తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
10 డిసెంబర్ 2025
పేజీలు : 8

## కొబ్బరి తోట గుర్తు వైపే జనం చూపు..!

### కమాన్ పూర్ సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ భారీ ర్యాలీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన మంగళవారం జిపి పరిధిలోని అన్ని వాడల్లో తిరుగుతూ సుమారు 1,000 మందికి పైగా మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కొబ్బరి తోట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ కు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మెజారిటీ ప్రజలు కొబ్బరి తోట గుర్తువైపే చూస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, బడా బడా నాయకుల నుంచి మొదలుకొని కార్యకర్తల వరకు అందరు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రంగు సత్యనారాయణ గౌడ్ విజయం కోసం తీవ్రంగా క ృషి చేస్తున్నారు. ఈ సందరరేగా సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. దుద్దిల్ల శ్రీధర్ బాబు అండతో కమాన్ పూర్ గ్రామ రూపురేఖలు మారుస్తానని... కొబ్బరి తోట గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ ఓటర్లను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి శ్రీపాదరావు విగ్రహం వరకు డబల్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. లైబ్రరీకి పక్కా భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లను, మురికి కాలువడ నిర్మాణాలను పూర్తి చేస్తానని తెలిపారు. అర్హులైన బీదలకు అందరికీ ఇందిరమ్మ గ ృహాలు మంత్రి శ్రీధర్ బాబుచే మంజూరు చేయిస్తానని, అసంపూర్తిగా ఉన్న శ్రీ ఆది వరహాస్వామి రోడ్డును పూర్తి చేయిస్తానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తానన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో సిద్దిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!

○ ఏ నోట విన్నా.. కత్తెర గుర్తు మాటే..!

○ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంగారు కళ్యాణి మహేష్

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండదండలతో కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి బంగారు కళ్యాణి మహేష్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన మంగళవారం సిద్దిపల్లి జిపి పరిధిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఏ నోట విన్నా.. కత్తెర గుర్తుకు ఓటు వేస్తామని ఓటర్లు తెలియజేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో మొట్టమొదటి సారిగా సర్పంచ్ బరిలో ఉన్నానని సిద్ది పల్లె ప్రజలు తమను దీవిస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని కళ్యాణి పేర్కొన్నారు. సిద్దిపల్లెకు గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపల్లె, శాలపల్లి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు చేస్తానని తెలిపారు. మురికి కాల్వలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తానన్నారు. వీధి దీపాలు గ్రామంలో అన్ని వాడల్లో ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. శాలపల్లి నుండి లింగాల రైతు వేదిక వరకు మెటల్ రోడ్డు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వేయిస్తానని స్పష్టం చేశారు. బురకాయల పల్లెలో సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తమను అత్యధి క మెజార్టీతో గెలిపిస్తే మీకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని కళ్యాణి మహేష్ పేర్కొన్నారు. మీ ఓటే మాకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్దానాలు గెలిచిన తర్వాత పూర్తి చేస్తానన్నారు.

## పట్టపగలే వీధి దీపాల వెలుగులు

### గ్రామ సమస్యలను పట్టించుకోని పంచాయతీ అధికారులు..





**తంగళ్ళపల్లి డిసెంబర్ 09 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ వీధి దీపాలు వెలుగుతున్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.. దేశాయి పల్లె, గోపాలరావు పల్లె గ్రామాలలో నిరంతరంగా విద్యుత్ వీది దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గత కొద్ది రోజుల నుండి నిరంతరం వీధి దిపాలు వెలుగుతున్న గ్రామ పంచాయతీ అధికారులు

**మిగతా 2లో**

## అక్రమ నగదు మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రుద్రంగి డిసెంబర్ 9 (జనంసాక్షి):** జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.చెక్ పోస్ట్ నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందరరేగా చెక్ పోస్ట్ వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు

**మిగతా 7లో**

### ప్రజలు శాంతియుత వాతావరణంలో

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా ఎస్పీ సాయి చైతన్య



**బోధన్, డిసెంబర్ 9 (జనంసాక్షి)** ప్రజలు శాంతియుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సాయి చైతన్య స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత నిర్వహణలో భాగంగా బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించాలన్నారు.. ప్రధానంగా బోధన్ డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన,

**మిగతా 2లో**

# 60 సంవత్సరాల ఆకాంక్షలను నెరవేర్చిన సోనియా గాంధీ

○ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సోనియా గాంధీ ○ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

○ ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 09(జనంసాక్షి) :** 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సాహసోపేత నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సోనియా గాంధీ కృషి చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కొనియాడారు.మంగళవారం సోనియా గాంధీ79వ, జన్మదిన వేడుకలను స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాల మేరకు సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 60 సంవత్సరాల ఆకాంక్షలను నిజం చేసి, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరుగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ పార్టీ ముందుకు రాని సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి జీవం పోసిన సోనియా గాంధీ79వ, జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సోనియా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సోనియా గాంధీ కుటుంబం మొదటి నుండి త్యాగాల కుటుంబం గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. రానున్న రోజులలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయదుంబిని మోగిస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత దన్నాయక్ దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు అమీరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, మాజీమార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ నేతలు చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మైనార్టీ నేతలు మోబిన్, రఫిక్, మేంగాని శ్రీనివాస్, గరిగే శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోసంతతిని కాపాడడం అందరి కర్తవ్యం

○ గోవులను కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే

○ గోమాతలో సమస్త విశ్వాన్ని, మానవాళి ఆరోగ్యాన్ని, ప్రకృతిని, భూమిని, పర్యావరణాన్ని కాపాడే శక్తి ఉంది

○ కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్



**హుజురాబాద్, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** గోమాతలో సమస్త విశ్వాన్ని, మానవాళి ఆరోగ్యాన్ని, ప్రక ృతిని, భూమిని, పర్యావరణాన్ని కాపాడే శక్తి ఉందని, అలాంటి గోసంతతిని కాపాడుకోవడం అందరి కర్తవ్యమని కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ అన్నారు. సోమవారం కాశెట్టి కుమార్ మాట్లాడుతూ...మన భారతీయ సంస్క ృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే అన్ని సమస్యలకు ప్రధాన కారణ మని అన్నారు. పరిస్థితి ఇదే విధంగా కొన సాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. నగరాలు, పట్టణాల్లోకే కాదు.. గ్రామాల్లోకి కూడా పాల ప్యాకెట్లు, పాల పౌడర్ డబ్బాలు, ప్యాకేజ్డ్ మిల్క్ ప్రొడక్ట్స్ (పాల ఉత్పత్తులు) వచ్చేసినయ్ నూటికి 90 శాతం మంది వాటిపైనే ఆధారపడి జీవించే పరిస్థితిలోకి వచ్చేసినం. లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు తినే తిండి, తాగే నీళ్ల వరకు అన్నీ కలుషితం అయిపోయినయ్. కడుపులో పిండాన్ని కూడా మనం తినే తిండితో కలుషితం చేస్తున్నం. బయట ప్రపంచంలోకి అడుగు పెట్టింది మొదలు జీవితాంతం రకరకాల టీకాలు, ఇంజక్షన్లు, మందులు, టెస్టతోనే గడిపే పరిస్థితి వచ్చింది. దీనికి కారణం మన భారతీయ సంస్క ృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే ప్రధాన కారణం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశముంది. ఈ పద్ధతి మారాలంటే భారతీయ మూలాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాశెట్టి కుమార్ అన్నారు. తల్లి తరువాత అంతటి గొప్ప స్థానం ఆవుకు ఇస్తాం. అందుకే గోమాత అని పిలుచుకుంటాం. మన%శీ% పండించే పంటలకు, తిండికి, శక్తికి గోమాత ప్రధాన కేంద్ర బిందువు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రక ృతి సమతుల్యతను కాపాడే జీవి ఏదైనా ఉందంటే అది గోమాత మాత్రమే..ఎందుకంటే గోమయం, గోమూత్రం, పాలు, పెరుగు, నెయ్యి సహా గోవు నుంచి వచ్చే ప్రతీ ఉత్పత్తి పర్యావరణానికి అత్యంత అనుకూలమైనదే. మనం, మన పిల్లలు బాగుండాలంటే గోవులను కాపాడుకోవాలని కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ కోరుతున్నాడు.

# పట్టపగలే వీధి దీపాల వెలుగులు

## గ్రామ సమస్యలను పట్టించుకోని పంచాయతీ అధికారులు..

సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో మురుగు కాలువలు, చేత్త సేకరణలో కూడా అలసత్వం వహిస్తున్నారు. గ్రామపంచాయతీలపై స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ కరువై సెక్రటరీలు,సిబ్బంది పనులపై అలసత్వం వహిస్తున్నారు. దీనివలన గ్రామ పంచాయతీకి విద్యుత్ బిల్లుల మోత వేలల్లో వస్తుంది. గ్రామపంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా తమ విధులు నిర్వహిస్తూ వారికి గ్రామపంచాయతీ పనులు పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ నిధులను కాపాడవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్సీ ఎస్టీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కార్యదర్శిగా అందే చంద్రయ్య నియామకం..



**చిగురుమామిడి డిసెంబర్ 09 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన అందే చంద్రయ్యను కరీంనగర్ జిల్లా ఎస్సీ,ఎస్టీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.తనపై నమ్మకంతో తనను నియమించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపే రాములకు,కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.సంఘానికి కట్టుబడి ఉంటు నిబంధనలను పాటిస్తూ సంఘం అభివ ృద్ధికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.అందే చంద్రయ్య నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**గంభీరావుపేట డిసెంబర్ 09 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద మంగళవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాలలక్ష్మి, మల్యాల రాజ్వీర్, సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, గుడి కాడి బాలయ్య, శంకర్, చందు గౌడ్, సంతోష్ తో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు ఇంట్లో సత్యనారాయణ వ్రతం



**ముస్తాబాద్ డిసెంబర్ 9 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రము లో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు స్వగ ృహంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం శ్రీశ్రీశ్రీ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి గారిచే శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం పూజ నిర్వహించారు ఈ దైవ కార్యక్రమాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల వివిధ పార్టీ నాయకులు , ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొని తీర్థ,అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

అతి సమస్యాత్మకమైనటువంటి పోలింగ్ స్టేషను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు (%వూా%)ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు క ృషి చేయాలని అధికారులకు తెలిపారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని , ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీ.ఐ విజయబాబు, బోధన్ సీఐ వెంకట్ నారాయణ, నిజామాబాద్ నార్త్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి . శ్రీనివాస్, రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క ృష?, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి , ఎడపల్లి ఎస్సై రమ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, కోటగిరి ఎస్సై సునిల్, వర్ని ఎస్సై ఎస్.రాజు, రుద్రూర్ ఎస్సై సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

### సింగరేణి హాస్పిటల్ సందర్శించిన తనిఖీ బృందం



**గోదావరిఖని, జనంసాక్షి :** 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం రామగుండం ఏరియా హాస్పిటల్‌ను తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్‌బాబు, ఇతర సభ్యులు సందర్శించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్,యస్ఓటు జియం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్‌రావు,ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, తనికీ బృదం డాక్టర్ శేషగిరిరావు, కమిటి సభ్యులు హరిశంకర్ డిజియం (ఐటి) కార్పొరేట్, రామగుండం ఏరియా హాస్పిటల్ ఎసియంవో డాక్టర్ బి.అంబికా, డాక్టర్ డివైసియంవో ప్రసన్నకుమార్,డాక్టర్ మద్దిలేటి,డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు.అనంతరం ఏరియా హాస్పిటల్‌లో పియంఇ సెక్షన్‌లో ఉద్యోగుల రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు.ఈ సందర్బంగా ఉత్తమ సేవాలు ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకు వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు.గతంలో భూగర్భ గనులలో ఎంతో పని ఒత్తిడికి గురి అయిన సందర్భంగా వివిధ వ్యసనాలకు అలవాటు పడేవారని ఇపుడు మిషన్ మైనింగ్ తేలిక పాటి పనుల వలన కుడా కొందరు అబ్సెంటిజం వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చుదిద్దటానికి డాక్టర్స్,మెడికల్ సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు.కమిటీ సభ్యులతోపాటు డాక్టర్స్, స్టాఫ్‌నర్స్, ఇతర అధికారులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లికి వీహెచ్‌ఆర్ ఆర్థిక చేయూత



**గోదావరిఖని, జనంసాక్షి :** మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న దళిత బిడ్డ సౌజన్యకు కాలేజీ ఫీజు కోసం రూ.లక్షయాభై వేల రూపాయలు (1,50,000/-) వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ల హరిష్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా హరీష్‌రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్యకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని..ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

## సింగరేణి జట్టుకు సిల్వర్ మెడల్

### అభినందించిన జీఎం లలిత్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :** గత నెల 28,29,30 తేదీలలో కొత్తగూడెంలో జరిగిన కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటిల్లో దేశవ్యాప్త బొగ్గు రంగ సంస్థల్లో 8 జట్లు పాల్గొనగా సింగరేణి జట్టుకు సిల్వర్ మెడల్ వచ్చింది.ఈ విజయంలో రామగుండం ఏరియా-1 ఓసీపీ-5 ఈపీ ఆపరేటర్ కైలసాకోటి శ్రీనివాస్, ఓసీపీ-5 హెడ్ ఓవర్‌మ్యాన్ బుద్ధా శ్రీనివాస్, జీడీకే.1అండ్3 ఇంక్లయిన్ మైనింగ్ సర్దార్ మీస హరీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచి కబడ్డీ రన్నర్ విజేతులుగా కీలకపాత్ర పోషించిన సందర్బంగా వారిని ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ ప్రత్యేకంగా ఘనంగా సన్మానించి మెడల్స్ అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ ఆర్‌జీ-1 ఏరియాలో పనిచేస్తున్న వివిధ గనులు..డిపార్ట్‌మెంట్లలోని ఉద్యోగులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారన్నారు. మానసికోల్లాసానికి ఆత్మస్తయిర్యం పెంపొందించటానికి ఈ క్రీడా పోటీలు ఎంతోగానో దోహద పడతాయన్నారు.ఆసక్తి గలిగిన ఉద్యోగులు పలు క్రీడాపోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, ఎజియం (ఐఇడి) ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ యం.రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.హనుమంతరావు,స్పోర్ట్స్ సూపర్‌వైజర్ హెచ్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## "కృష్ణవేణి" చిన్నారుల ఆపన్నహస్తం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించబడిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ద్వారా వచ్చిన డబ్బులతో వీర్లపల్లి గ్రామంలో గల ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో సుమారు 40 మంది వృద్దులకు ఒక రోజుకు సరిపడా నాన్ వెజ్ భోజనంతో పాటు రూ. 10,000/- ల నగదును ఆశ్రమ నిర్వాహకులు పి.టి.స్వామి గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు పాఠశాలలో గల సుమారు 280 మంది యూకేజీ విద్యార్థిని, విద్యార్థులను ఈశ్వర కృప వృద్ధాశ్రమం నకు తీసుకువెళ్ళి అక్కడ వృద్ధులతో విద్యార్థులు వారి నానమ్మ, అమ్మమ్మ, తాతయ్య లాగా అనుకుని వారితో మమేకమై సుమారు 3 గం.లు వారితో సరదాగా గడిపారు. ఆ వృద్ధులను వారి మనవడు, మనవరాలి ప్రేమను చూపించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి కి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ కి ఆశ్రమ వృద్దులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటి నుండే కన్నవారి మీద ప్రేమాను రాగాలు కలిగేలా చేస్తున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ డైరెక్టర్లు సీతా రాంరెడ్డి, సత్తయ్య , మాధవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయనులు పాల్గొన్నారు.

## బొమ్మేన గ్రామం నా పుట్టిన గ్రామం

### గ్రామ అభివృద్దే నా కర్తవ్యం



**కథలాపూర్, డిసెంబర్ 9,(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని బొమ్మేన గ్రామము లోని గత 25 సవత్సరాలుగా చిందాం సుధాకర్ వైద్య వృత్తిలో గ్రామానికి ఎన్నో సేవలు అందిస్తు గ్రామంపై ఎంతో అభిమానం తో పూర్తి అవగాహనతో గ్రామంలోని అన్నీ సమస్య ల పై ద్రుష్టి పెట్టి కత్తెర గుర్తు పై ఆకాండ విజయం తో గెలుస్తారని బొమ్మాన గ్రామ ప్రజలు కలిసి కట్టుగా ప్రచారం తో విధి వీధిలో తిరుగుతూ ప్రతి ఒకరి మనసుల పేరు గాంచిన సుధాకర్ కీ యువత గ్రామ ప్రజలు మహిళలు భ్రమ్మ రథం కట్టారు గ్రామానికి ఎన్నో సేవలు చేయడానికి అయినా మరియు గ్రామానికి అన్నీ విధాలా సహాయ కార్యకమాలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ విజయ్ దివస్



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9న 'విజయ్ దివాస్ గా ఘనంగా నిర్వహించుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మంగళవారం మంథని పట్టణంలోని బారత రాజ్యాంగ నిర్మాత డా,బీఆర్ అంబేద్కర్, పాత పెట్రోల్ బంక్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోబాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని అన్నారు. నవంబర్ 29న దీక్షా దివస్ ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 09న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

### ఐదు వార్డ్ మెంబర్ ఏకగ్రీవం

**వీణవంక డిసెంబర్ 9(జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీవమయ్యారు. హుజురాబాద్ డివిజన్ లోనే ఏకైక ఏకగ్రీవ గ్రామ పంచాయతీగా మల్లన్నపల్లి నిలిచింది.సర్పంచ్ తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతి ఏర్పడగా రెండో సర్పంచ్ గా సరోజన మధుకర్ రెడ్డి ఏక గ్రీవం ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కి తొడ్పాతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణ పై శిక్షణ

### బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

**పిట్లం డిసెంబర్ 9(జనం సాక్షి)**ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మంగళవారం రోజున సాయి గార్డెన్ లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఎంపీడీవో రఘు తదితరులు పాల్గొన్నారు



# సీఎంఆర్ రైస్ సరఫర గడువు లోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 09(జనంసాక్షి) :** రబీ సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఎం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్,ఎఫ్.సి. ఐ . డివిజనల్ మేనేజర్ రవి ప్రకాష్, మేనేజర్ ఎఫ్. సి . ఐ . క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రూపు దిద్దుకున్న తెలంగాణ తల్లి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 09(జనంసాక్షి) :** సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహం కలెక్టరేట్ వద్ద రూపుదిద్దుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి. వేణులిలితో కలిసి మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై మొదటిసారి సానుకూల ప్రకటన చేసిందని, ఆ రోజు ప్రజల పోరాట ఫలితాలను స్మరించు కుంటూ నేడు కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యమకారులను, తెలంగాణ నిపుణులతో చర్చించి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక గుర్తింపు తెచ్చిందని, రాష్ట్ర సచివాలయం తో పాటు ప్రతి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంప్రదాయాల సంస్కృతి, పోరాట స్ఫూర్తికి ప్రత్యేకంగా నిలిచేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశామని అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఒకవైపు కొడవలి మరోవైపు పోత్తం/జవళి సంపద సిరి సంపత్తి సూచకంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పాదాల వద్ద తెలంగాణ భూభాగాన్ని సూచించే చిహ్నాలు పల్లె బతుకులు సంప్రదాయాలు జానపద సంస్కృతి ప్రతికాత్మక రూపాలు కనిపిస్తాయని తెలిపారు. తెలంగాణ తల్లి ఆకృతి, వేషధారణ, ఆభరణాలు అన్ని తెలంగాణ పల్లె మహిళల సంప్రదాయ వైభవాన్ని ప్రతిభ నుంచి రూపకల్పన చేశామని, ఈ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని ప్రజల త్యాగాలను జానపద సంస్కృతిక వారసత్వాన్ని మరింత చేసే శాశ్వత దినంగా భావించ పడుతుందని అన్నారు.పెద్దపల్లి కలెక్టరేట్‌ను సందర్శించే ప్రజలను ఆకట్టుకునేలా విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని, పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్షణలో నిర్మాణం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి బి. ప్రకాష్ , ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 09(జనంసాక్షి) :** 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు , ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత సమయం కేటాయించి రక్తదానం చేయాలి

## బి2 ఫౌండేషన్ అధ్యక్షుడు బెజ్జంకి నరేష్



**పెద్దపల్లి,డిసెంబర్ 09(జనంసాక్షి) :** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతీ ఒక్కరు కనీస బాద్య తగా భావించాలని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ఉద్ఘాటించారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలికి అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తం రెండు యూనిట్ల రక్తం అవసరం కాగా బి2 ఫౌండేషన్ ఆద్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, సమయాభావం వల్ల రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావడంలేదని, దీనివలన అత్యవసర సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రక్తదాతల ఆలోచన విధానం వలన రోగులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసమయాన్ని కేటాయించి మరీ రక్తదానం చేయాలని యువతను కోరారు. కాగా 41వసారి రక్తదానం చేసి నరేష్ యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఆయనతో పాటు నాగులమల్యాల సతీష్ అనే యువకుడు సైతం రక్తదానం చేశాడు.

# ప్రజల మాటే నా బలం.. అభివృద్ధి నా లక్ష్యం

## చిల్లర్గి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాధ మురళీధర్ గౌడ్




**పిట్లం డిసెంబర్ 09(జనం సాక్షి)**గ్రామ అభివృద్ధి ప్రజా సేవే తన లక్ష్యమని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని మీనాగోని రాధ మురళీధర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తు కే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త మాజీ జడ్పిటిసి మురళీధర్ గౌడ్ పిట్లం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, అలాగే నేను కూడా గతంలో సర్పంచిగా మరియు ఎంపీటీసీ గా, సొసైటీ డైరెక్టర్ గా గ్రామ అభివృద్ధి చేశానని, అనుభవం ఉన్న వ్యక్తిగా మీ అందరిని కలుపుకొని సమాజసేవ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు సహకారంతో అందరిని కలుపుకొని పెండింగ్లో ఉన్న పనులతో పాటు గ్రామ అభివృద్ధి, ప్రజా సేవే నా లక్ష్యంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకున్నానని చాలామంది కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారని అన్ని సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, మాజీ జెడ్పిటిసి తన భర్త మురళీధర్ గౌడ్ సహకారంతో జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు కే ఓటు వేసితననుఆశీర్వదించాలని కోరారు.

# భారీగా మద్యం రవాణా భగ్నం ఒకరిపై కేసు నమోదు



**ముస్తాబాద్ డిసెంబర్ 9 (జనం సాక్షి)**అక్రమ మద్యం రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపు తున్నారు. ముస్తాబాద్ మండ లం మద్ది కుంట గ్రామానికి తరలి స్తున్న భారీ మొత్తంలో అక్రమ మద్యాన్ని ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.మొహినికుంట గ్రామానికి చెందిన పల్లెటి కుమార్ అనే వ్యక్తి అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు తనిఖీలలో పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 167 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం పరిమాణం 30.6 లీటర్లుగా ఉందని అధికారులు వెల్లడించారు. ?అధికారులు అక్రమ మద్యం రవాణాకు ఉపయోగించిన కారును కూడా సీజ్ చేశారు.అక్రమ విక్రయాలు మరియు రవాణా చట్టరీత్యా నేరం కావడంతో, నిందితుడు పల్లెటి కుమార్‌పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అక్రమంగా మద్యం అమ్మకాలు, నిల్వ మరియు రవాణా చేయడం శిక్షార్హమైన నేరం. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేస్తాం అని ఎస్సై గణేష్ హెచ్చరించారు.ప్రజలు కూడా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల సమా చారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని ఎస్సై ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ

## జయంతి వేడుకలు



**డిసెంబర్ 09(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 79 వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూపీఏ చైర్ పర్సన్ గా భారత దేశానికి ఎన్నో సేవలు చేసినటువంటి నాయకురాలు అని అన్నారు. దేశం కోసం తన కుటుంబ త్యాగాలతో ఎంతో నష్టపోయిన దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించింది.తెలంగాణ రాష్ట్రం దోపిడికి గురవుతుందని గుర్తించింది సోనియా గాంధీ అని తెలిపారు. రాష్ట్రాన్ని ఇవ్వడం ఎంత కష్టమైనా వ్యయ,ప్రయాసలకు ఓర్చి తెలంగాణలో ఆత్మ బలిదానాలకు చేసుకోవద్దని రాష్ట్రాన్ని ప్రకటించింది. దీనివలన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనలో ఎంతగానో నష్టపోతుందని తెలిసికూడా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు స్వరాష్ట్రాన్ని ప్రకటించిందని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంతవరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. సోనియా గాంధీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు ,మండల ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు లక్షలు పట్టివేత

**గంభరావుపేట డిసెంబర్ 09 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం స్థానిక ఎన్నికల కోడ్ లో భాగంగా మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతమైన పెద్దమ్మ స్టేజి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం రోజు మూడు లక్షల రూపాయలు సీజ్ చేసినట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు



# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించండి



## ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 09(జనంసాక్షి)** : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడో విడతలోసుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి సర్పంచ్ గా కొత్తూరి స్వరూప రవి, నారాయణ రావు పల్లి సర్పంచ్ గా నామని రాజిరెడ్డి, రాముని పల్లి సర్పంచ్ గా సబ్బని అనసూయ, పెద్దపల్లి మండలం రాంపల్లి సర్పంచ్ గా కనపర్తి సంపత్ రావు, పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా పిట్టల రవీందర్, ఎలిగేడు మండలం రేకల్దేవ్ పల్లి సర్పంచ్ గా మద్దెల రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధికి పట్టు గొమ్మలాంటి వని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపిస్తాయని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గం లోని అన్ని గ్రామ పంచాయతీలలో మూడో విడత జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని విజయ రమణారావు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, అమీరిశెట్టి రాజలింగం, తిరుపతి, పడాల అజయ్ గౌడ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బందారి రమేష్,మస్నాల రవీందర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, పహీం, వేగోళం అభయ గౌడ్, పల్ల సురేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, తదితరులు పాల్గొనగా, నూతనంగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచులు ఎమ్మెల్యే విజయరమణారావును ఘనంగా సన్మానించారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



**పిట్లం డిసెం బర్ 09(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని గడి హనుమాన్ గుడి వద్ద గల అంగన్వాడి కేంద్రానికి నాలుగు కుర్చీలు అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి గర్భిణీలు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉంది అనే సమాచారం రాగానే ఈ అంగన్వాడి కేంద్రానికి నాలుగు కుర్చీలు వితరణ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, కార్యదర్శి బాలు ,కోశాధికారి సభ్యులు చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్ రాధ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**చిగురుమామిడి డిసెంబర్09 (జనంసాక్షి)**:తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఇచ్చి,తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ దేనిని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రదాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఉక్కు మహిళ మహిళ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,నరసింహారెడ్డి, సంజీవ్,సంపత్ రెడ్డి,ప్రసాద్, వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్దపల్లి గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం



**ఆర్మూర్, డిసెంబర్ 9 ( జనం సాక్షి)**:రెండవ సాధారణ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆలూర్ మండలం మిర్దపల్లి గ్రామంలో సర్పంచ్ పదవికి ఎటువంటి ప్రత్యర్థులు లేకపో వడంతో యల్లా సాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా సర్పంచ్గా ఏకగ్రీ వంగా ఎన్నికైన యల్లా సాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ డిసెంబర్ 9 (జనం సాక్షి)**కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏళ్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కిషన్ రావు, ఒరగంటి తిరుపతి, మాజీ ఎంపీటీసీలు, శీల ప్రశాంతు, వనిత, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరేపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ఏకగ్రీవం

## సర్పంచిగా వర్ని లావణ్య మోహన్ రావు



**సైదాపూర్ డిసెంబర్ 9 (జనం సాక్షి)** సైదాపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం మరియు ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవం కావడం జరిగినది సర్పంచిగా వర్ని లావణ్య మోహన్ రావుఉప సర్పంచ్ వెంగళ రవి ఐదో వార్డు వార్డు సభ్యులుగా1 ఆవునూరు సుజాత శ్రీనివాస్2 లొల్లేటి కళ్యాణి విజేందర్3 వెంగళ కుమార్4 గుంటి అయిలయ్య 6 మొగిలి లచ్చమ్మ రాజయ్య7 గోంగూల మల్లేశ్వరి శ్రీనివాస్ 8 వర్ని సతీష్ ? ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# ప్రత్యేక తరగతి గదిని ప్రారంభించిన మల్లారెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** పేద ప్రజలకు పూర్వ ప్రాథమిక విద్యను ఆంగ్ల మాధ్యమంలో అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ఎంపిక చేసిన పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ఉన్నతపాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనుమల మల్లారెడ్డి అన్నారు.స్థానిక గాంధీనగర్లోని గాంధీ పార్క్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యకై ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదిని మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ప్రీ ప్రైమరీ విద్యార్థులు చక్కని విద్యనభ్యసించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ని, ఆయాని ఏర్పాటు చేయడంతో పాటు ఆకర్షణీయమైన తరగతి గదిని రూపొందించడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో కల్పించిన పూర్వ ప్రాథమిక విద్య తరగతులను ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాల్వ రాంబాబు, ఉపాధ్యాయ బృందము శ్రీరాముల రమేష్, గోదాదేవి, విజయశాంతి, బిళ్ళ సంపత్, సంగీత, దేవి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు కచ్చు దివ్య, ఆయా జ్యోతి పాల్గొన్నారు.

# 'ఖని'లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడు కలు మంగళవారం గోదావరి ఖనిలో నిర్వహించారు .తెలం గాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్.. ఐఎన్టీయూసీ సెక్రటరీ జన రల్ జనక్ప్రసాద్ ఆదేశం మేరకు జనక్ భవన్లో వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డపేలి దాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బైసన్ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ నాయకులు నవీన్, అల్లావోదీన్, బ్రాంచ్ సెక్రటరీ ఏదులపురం శ్రీనివాస్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ అనిల్, ఆఫీస్ ఇంచార్జ్ గద్దం వెంకటేశ్వర్లు,˚ట్ సెక్రటరీలు ఆంజనేయులు, శ్రీనివాస్, మల్లేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రమేష్, బాపు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న

## సింగరేణి సిబ్బందికి ఆన్ డ్యూటీగా పరిగణించాలి

## బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఏరియా–1 జనరల్ మేనేజర్ లలిత్కుమార్కు సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) వినతిపత్రాన్ని మంగళవారం సమర్పించారు.అనంతరం బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జరుగనున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా సింగరేణి 11 ఏరియాల నుంచి ఎన్నికల సందర్భంగా పనిచేస్తున్న సింగరేణి సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ చేయవలసిందిగా ఆయా ఏరియాలలో యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందన్నారు.గ్రామపంచాయతీ ఎలక్షన్ డ్యూటీలలో విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని,కానీ, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గత ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లలో విధులు నిర్వహించిన సిబ్బంది ఎన్నోరకాల ఆర్థిక నష్టాలు చవి చూడటం జరిగిందని పేర్కొన్నారు.సంవత్సరం మస్టర్లలో 'ఎలక్షన్ డ్యూటీలో నిర్వహించిన రోజులు కలవలేదని, క్వార్టర్లీ బోనసులో కూడా నష్టం జరిగిందని, లాభాల వాటాలో కూడా నష్టం జరిగిందని, మస్టర్ల ఆధారంగా ఇచ్చే లీవ్లలో నష్టం జరిగిందని,ప్లే-డేలో కూడా నష్టం జరిగిందన్నారు.పై విషయాలను పరిగణంలోకి తీసుకొని ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎలక్షన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆన్ డ్యూటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఎంఎస్ ఆర్జీ–1 ఉపాధ్యక్షులు కర్రావుల భూమయ్య, అజయ్, రమేష్, గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న జిల్లా టాస్కోర్స్ , బోయినపల్లి పోలీసులు

❍1,33,000 రూపాయల విలువ గల మద్యం, ఒక కార్ సీజ్ ❍ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**బోయిన్ పల్లి డిసెంబర్ 09 (జనంసాక్షి):** పంచాయతీ ఎన్నికల సందరరేగా అక్రమ మద్యం,తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ బోయిన్పల్లి పోలీసులు. ఈసందరరేగా బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ మాట్లాడుతూ స్థంభంపల్లి గ్రామానికి చెందిన సంతోష్ సుమన్ అనే ఇద్దరు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని నాంధికామాన్ వద్ద గల వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేసి స్థంభంపల్లి గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ బ ృందం బోయినపల్లి పోలీసులు దాడులు నిర్వహించాగా వారి వద్ద 1,33,000రూపాయల విలువగల 253 లీటర్ల మద్యం లభించింది,ఎన్నికల నియవళి ఉల్లగించిన నేపథ్యంలో అట్టి మద్యం,వారు తరలిస్తున్న కార్ ను సీజ్ చేసి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని






బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ తెలిపారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే నియమావళి ప్రకారం చర్యలు తప్పవి ఈసందరరేగా ఎస్.ఐ హెచ్చరించారు.

## దుబ్బాతండా గ్రామ సర్పంచ్ గా మంగ్యా నాయక్ ను గెలిపించండి

కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ పిలుపు

**ఎడపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి) :**
దుబ్బాతండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ మద్దతుతో నిలబడిన మంగ్యా నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు దుబ్బాతండా గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మంగ్యానాయక్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగ్యానాయక్ దుబ్బా తండా గ్రామ అభివ ృద్ధికి విశేషం గా కృషి చేసే మనిషి అని, ఆయనను అందరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ప్రజాబలం లేని ఇతర వ్యక్తులు చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, మంగ్యానాయక్ గెలిస్తే గ్రామం అభివ ృద్ధి పథంలో నడుస్తుందని సూచించారు.



వీరితోపాటు జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశరథ్, దుబ్బతాండ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మందాలలింబయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం మరువలేనిదని అని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి తెలంగాణ ప్రజల కోసం స్వరాష్ట్రం ఏర్పాటు చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మార్కెట్ డైరెక్టర్ మేకల ప్రభాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి సీనియర్ నాయకులు తోట మల్లేశం దేవరకొండ నరసింహ చారి బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట పట్టణ అభివ ృద్ధికి హామీ

సేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాల లక్ష్మి..

**గంభీరావుపేట డిసెంబర్ 09 (జనంసాక్షి):** గంభీరావుపేట పట్టణ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న గాండ్ల బాలలక్ష్మి ,ప్రజల అభివ ృద్ధి ఆశయాలను కేంద్రీకరించిన ప్రణాళికలను గ్రామస్తుల ముందుంచారు. "మీ ఆశ%ా% మా శ్వాస" అనే నినాదంతో సాగుతున్న తన ప్రచారంలో, గ్రామంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బాల లక్ష్మి మాట్లాడుతూ , ప్రజల ఆశీస్సులతో ముందు కూడా అదే శ్రద్ధతో గ్రామ సమస్యలను ఎదుర్కొంటామని తెలిపారు. పట్టణంలోని మురుగునీటి నిల్వ సమస్య, డ్రైనేజీ పునరుద్ధరణ, వీధి దీపాల మరమ్మత్తు, గ్రామ శు భ్రతు ఇవన్నీ ప్రాధాన్యతగా తీసుకుంటానని చెప్పారు. కోతుల, కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో లింగన్నపేట గంభీరావుపేట మధ్య ఉన్నటువంటి ఎగువ మానేరు వాగు వంతెన నిర్మాణానికి క ృషి చేస్తానని, డైలీ మార్కెట్ కూర్చోవడానికి యాడ్ నిర్మిస్తానని, రోడ్డు నిర్మాణం చేస్తానని, ప్రతి వాడలో నీటి సమస్యపై పోరాడతాననిజనన, మరణ, వివాహ ధ ృవీకరణ పత్రాలను 7 రోజుల్లో అందించేలా గ్రామ వ్యవస్థను బలపరుస్తానని చెప్పారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ,పునరుద్ధీకరణ, దేవాలయ నిర్మాణానికి క ృషి చేయడం కూడా తన ప్రణాళికలో భాగమని చెప్పారు. హిందూ, ముస్లిం, దళిత స్మశాన వాటికల అభివ ృద్ధి, యువతకు వ ృత్తి శిక్షణ కేంద్రాల ఏర్పాటు, పరిష్కారం కోసం పెద్దల కమిటీ ఏర్పాటు వంటి కీలక అంశాలను వివరించారు. ఇల్లు లేని పేదలకు అర్హులైన లబ్ధిదారులకు, పట్టాలు మంజూరు చేయాలని గ్రామసభలో తీర్మానం చేయిస్తానని చెప్పారు. వ ృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి



సేవలను అందిస్తామని తెలిపారు. చివరిగా, "పదవి లేకున్నా మా కుటుంబం ప్రజల మధ్యే ఉంటుంది%ా% మీ సేవలో నిలబడేందుకు నాకు మరో అవకాశం ఇవ్వండి" అంటూ "కత్తెర" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**వేములవాడ (జనంసాక్షి):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పలు మండలాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్, చందుర్తి మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.పరిశీలనలో తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, అబూ బాకర్, భూపతి, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోళ్లు లేక.. లారీలు రాక..

○ సెంటర్లలతో పేరుకుపోతున్న ధాన్యం నిల్వలు
○ ఆందోళనలో అన్నదాతలు

**కోనరావుపేట(జనంసాక్షి):**
ఆరుగల్ల శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలే కొనుగోలు కేంద్రంలో దాన్యం కుప్పలు పోసి రోజులు గడుస్తున్నా అధికారులు నత్త నడకన కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.



కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. తూకం వేసిన ధాన్యం నిల్వలు కూడా లారీల కొరతతో పెరిగిపోతున్నాయి. తూకం వేసిన ధాన్యం మిల్లులకు పంపిస్తే తూకంలో తక్కువ వస్తుంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు లారీల కొరతతోనే ధాన్యం నిల్వలు ఉంటున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై పై అధికారి దృష్టికి తీసుకెళ్లినా కూడా సమస్య పరిష్కారం పోవడం లేదంటూ కొనుగోలు కేంద్ర నిర్వాహకులుతెలుపుతున్నారు వెంటనే లారీల కొరత తీర్చాలని కోరుతున్నారు

# మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు చేస్తే ఊరుకోం

○పెద్దపల్లి కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు మహేష్




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 09 (జనంసాక్షి) :** ఇటివల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంత్రి శ్రీధర్‌బాబుపై ఉద్యోగాల విషయంలో వాస్తవాలను వక్రీకరణ చేసి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి ఇరికి మహేష్ అన్నారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ ఐటి పరిశ్రమల మినిస్టర్‌గా విఫలమైయ్యాడని, సత్య దూరమైన మాటలుని సిగ్గుగా మాట్లాడాన్ని యువజన కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.. గత రెండేళ్లలో తెలంగాణ యువత భవిష్యత్తు మలుపు తిప్పింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారం చేపట్టిన తర్వాత భర్తీ చేసిన ఉద్యోగాలు 61379 దానిలో 8632 సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతున్నవని, మొత్తం కలిపి 70వేల ఉద్యోగాల ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్తించాలని తెలిపారు. మంథని నియోజకవర్గానికి జేఎన్టీయూని, ఉద్యానవన యూనివర్సిటీని ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీని తీసుకు వచ్చిన చరిత్ర ఈరోజు మంత్రి శ్రీధర్ బాబుదేనని, యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసిన పార్టీ కాంగ్రెస్ అని వార్షిక జాబ్ క్యాలెండర్ కోసం ప్రయత్నం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ మంత్రిగా లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చిన చరిత్ర శ్రీధర్‌బాబు దేనన్నారు. స్కూళ్లలో పాఠాలు తెప్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ రేసింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన ప్రముఖ పాత్ర పోషిస్తూ తెలంగాణకు లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే మంత్రిపై అసత్యపు ఆరోపణలు, సత్య దూరమైన మాటలు మాజీ ఎమ్మెల్యే మాట్లాడాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేశ్, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, మార్కరాజు,తడబోయిన సాగర్. నాచగోని దశరథన్ గౌడ్. ఆకుల రాజిరెడ్డి, సారయ్య నాయక్, మోత్కూ అవినాష్. మీర్జా అప్సర్, బాదే దశరథ్, పూజారి రాకేష్, ప్రశాంత్ గౌడ్, బాదే తేజ, బోర్లు సంపత్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



# సిజనల్ వ్యాధులపై విద్యార్థులు జాగ్రత్త వహించాలి

మండల వైద్యాధికారిని డాక్టర్ సారియా అంజుం

**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 09, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలో గల యూపిఎస్ పాఠశాలలో మంగళవారం మండల వైద్యాధికారిని డాక్టర్ సారియా అంజుం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను జిల్లా వైద్యాధికారిని రజిత సందర్శించి వైద్యా సిబ్బందికి విద్యార్థులకు సీజనల్ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు వహించే విధంగా అవగాహన కల్పించారు. డాక్టర్ సారియా అంజుం మాట్లాడుతూ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి పర్సనల్ హైజిన్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 92 మంది విద్యార్థులను పరీక్షించగా 15 మంది విద్యార్థులకు సాధారణ జలుబు, 5గురికి ఆర్‌డిటి కిట్స్ రక్త పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో డాక్టర్ సాయిచంద్ర, డాక్టర్ సంధ్యారాణి, ఎల్లారెడ్డిపేట వైద్య సిబ్బంది ఇందిరా, స్నేహ, రుత్తమ్మ, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 09 (జనంసాక్షి) :** పట్టణములో ఏఐసిసి అగ్రనేత తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... సోనియాగాంధీ రాజకీయ జీవితంలో 22ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సేవలు అందించిన సోనియా గాంధీ లౌకిక వాదానికి కట్టుబడుతూ, నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపి రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేశ్, మార్క రాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, కేశవులు, శనిగరం తిరుపతి, ఎం. రాజేష్, ఆకుల రాజిరెడ్డి, సాగర్, సారయ్య నాయక్, నాచగోని దశరథం గౌడ్, ఇరికి మహేష్, మోత్కు అవినాష్, తోట సంపత్, పూజారి రాకేష్, మీర్జా అప్సర్, ఆరెల్లి ప్రశాంత్ గౌడ్, శంకర్ నాయక్, తిరుపతి నాయక్, ఒరుగంటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-2 ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ ఔదార్యం..

మృతుని కుటుంబానికి 5లక్షల చెక్కు అందజేత

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 09 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ తోటి కాంట్రాక్టర్ ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి ఆర్థిక చేయూత నందించారు. మంగళవారం కాలనిలో రాయినేని రాజు భార్యకు 5లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్స్ ప్రతి ఒక్కరు పోగు చేసిన డబ్బులను మృతుని కుటుంబానికి అందజేసి వారు ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్స్ గోగుల మహేందర్ రెడ్డి, తన్నీరు రమేష్, బత్తిని శ్రీనివాస్, అంకాల శ్రీనివాస్, శ్రీరాముల సత్యనారాయణ, గురిజాల మహేందర్, బత్తిని శరత్, గుంటి అశోక్, కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 09, (జనంసాక్షి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, సోనియాగాంధీ చిత్రపటానికి నాయకులు పాలా భిషేకం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్యలు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆత్మ బలి దానాలకు చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా నాయకులు షేక్ గౌస్, రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎరుపుల శ్రీనివాస్, సూదిది రాజేందర్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పందిర్ల శ్రీనివాస్, పందిర్ల లింగం, ఇలియాస్, అంతేర్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నగదు మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహరించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈకార్యక్రమంలో చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.

# 42% అమలు చేయాలని,పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీకి తరలిన నేతలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 09(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ, కార్యక్రమానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నారాయణ తదితరులు భారీ ఎత్తున బయలుదేరి తరలివెళ్లారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమం లో పాల్గొనటానికి రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు,బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో జిల్లా బీసీ నాయకులు ముకుమ్మడిగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్, తాడురి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని సర్పంచ్ ఎలక్షన్స్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని తక్షణమే 42 శాతం రిజర్వేషన్ అమలు అమలు కోసం పార్లమెంట్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమానికి ముకుమ్మడిగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీసీ బీసీ జేఏసీ నాయకులు కోమటిపల్లి రాజేందర్,నర్సింగోజు శ్రీనివాస్, స్వరూప,మహేందర్, ప్రవీణ్, హర్ష, కవిత, సంతోష్, బీసీ నాయకులు ఉన్నారు.



# ఎన్నికల దావత్ షురూ !

○ గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..

○ మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు



**కొనరావుపేట(జనంసాక్షి):** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలంపాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షించడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

**ఎన్నికలు అంటేనే సుక్క, ముక్క..**

ఎన్నికలు అంటే సుక్క ముక్క అనే ట్రెండ్ కొనసాగుతుంది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో కుల పెద్దలు నలుగురిని ప్రభావితం చేసే కార్యకర్తలను మద్యం తో దావతులు చేశారు. మాంసం, డబ్బు, మద్యల పంచడానికి గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించాలని తాపత్రయంతో 10, 20 మందికి ఒక్కొక్క టీం తయారుచేసి దావతులు ఇస్తున్నారు. మద్యం , మాంసం ఆశచూపి ఓటర్లను ఆకర్షింప చేసుకుంటున్నారు..

**కుల సంఘాలకు ఆఫర్లు...**

ఆశావహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఆయా రాజకీయ.పార్టీల్లోనూ ఆశావాహులు కుల సంఘాల ఆధారంగా చేసుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా మాంసం, డబ్బు, మద్యం పంచే ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికలల్లో సర్పంచ్ నన్ను గెలిపిస్తే. సంఘానికి అది చేస్తా ఇది చేస్తానని రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు.

**ఆరు రోజులు దావత్లు..**

పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడానికి 5 రోజులు గడువుంది. ఈ 5 రోజులు ఓటర్లను మభ్యపెట్టి దాపతులు ఇస్తే మనమే గెలుస్తామని గల్లీకొకరిని ఇన్చార్జిలను నియమించుకున్నారు. తమ్మ నువ్వ ఈ గల్లీ చూసుకో, తమ్మి నువ్వు ఈ గల్లీ చూసుకో అని గల్లీకి ఒకరిని నియమించుకున్నారు గ్రామము లో ఎన్నికల ఫుల్ జోష్ కనిపిస్తుంది 5రోజు దాటితే కానీ ఎవరి ఎత్తుగడ పనిచేస్తుందో వేచి చూడాల్సిందే..



## చివరిరోజు హోరెత్తిన ప్రచారం

○ చెక్కపెల్లిలో ఉంగరం' జోరు

○ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

○ సర్పంచ్ అభ్యర్థి అడ్డిక లక్ష్మి శ్రీనివాసరెడ్డి

**వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపెల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి అడ్డిక లక్ష్మీ శ్రీనివాసరెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ మద్దతుతో బరిలో ఉన్న ఆయన, తన ఎన్నికల గుర్తు అయిన 'ఉంగరం' గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలోని యువకులు, మహిళలు, రైతులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు.అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.ఈ సందర్భంగా అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేము అధికార పార్టీ మద్దతుతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామన్నారు.గతంలో గ్రామంలో చేసిన సామాజిక సేవను గుర్తు చేస్తూ మిగిలిపోయిన అన్ని పనులను త్వరగా పూర్తి చేస్తామని, చెక్కపెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అడ్డిక లక్ష్మి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డి, స్థానిక యువకులు, నాయకులు, మహిళలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చివరిరోజు వట్టెంలలో ఎన్నికల ప్రచారం

○ ఉంగరం గుర్తుకు అవకాశం ఇవ్వండి

○ మహిళలు, యువత నుండి శేఖర్ కు సాదర స్వాగతం ఉంగరం గుర్తుకు మద్దతుగా నినాదాలు

**వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు అత్యంత రసవత్తరంగా మారింది. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశీల శేఖర్ తన ఎన్నికల గుర్తు అయిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ తుది ప్రచార పర్వంలో అశీల శేఖర్ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, వాడవాడలా తిరుగుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకున్నారు. తన ఉంగరం గుర్తును ప్రజలకు వివరించి వట్టెంల గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో మహిళా ఓటర్లు శేఖర్ కు, యువత, పెద్దలు సాదర స్వాగతం పలకడం ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రచార ఘట్టంలో అశీల శేఖర్ మాట్లాడుతూ వట్టెంల గ్రామం ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని, సరైన తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు లేకపోవడం, పారిశుద్ధ్య సమస్యలు గ్రామస్తులను తీవ్రంగా వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ సమర్థవంతంగా పరిష్కరించడానికి, వట్టెంల లో నిజమైన అభివృద్ధిని చూడాలంటే, ఈసారి ఎన్నికల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. తనకు సర్పంచ్గా అవకాశం ఇస్తే, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ముఖ్యంగా మహిళా సాధికారతకు కృషి చేస్తానని అశీల శేఖర్ హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే, స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలిగే పటిష్టమైన నాయకత్వం అవసరం అని వారు తేల్చి చెప్పారు. ఎన్నికల బ్యాలెట్ పేపర్లో తన ఉంగరం గుర్తును చూసి తప్పక ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ తుది ప్రచార కార్యక్రమంలో వారి వెంట గ్రామ నాయకులు, యువకులు, మహిళలు, ఆయన మద్దతుదారులు ,పెద్ద సంఖ్యలో పాల్గొని ఉంగరం గుర్తుకు మద్దతుగా నినాదాలు చేశారు.

## సమస్యలు పరిష్కరించండి

○ జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం



**వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

## భీమన్న ఆలయ హుండీ ఆదాయం రూ.1 కోటి 29 లక్షలు



**వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ భీమేశ్వరాలయం నందు 14 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించారు.ఈ లెక్కింపులో హుండీ ఆదాయం రూ. 1 కోటి 29 లక్షల 27 వేల 470 రూపాయలు సమకూరినట్లు అలాగే బంగారం, వెండి మిశ్రమ బంగారం : 60 గ్రాములు 500 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి : 3 కిలోల 800 గ్రాములు సమకూరునట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ రాజమౌళి , ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హెూమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు , ఆలయ సిబ్బంది తో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు హుండీ వెంపకము లో పాల్గొన్నారు.

## ఘనంగా దీక్ష దివాస్ వేడుకలు

○తెలంగాణ తల్లికి పాలాభిషేకం ○పేదలకు పండ్లు పంపిణీ

○బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏను మనోహర్ రెడ్డి



**వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలో "విజయ్ దివస్" సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పింక్ బెలూన్లను ఎగురవేసి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, గుడి ఆవరణలో పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్,ఈ సందర్భంగా వారు మాట్లాడూతు డిసెంబర్ 9 చరిత్రలో మర్చిపోలేని రోజు అని కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తుచేశారు.కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా.. అందుకే 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, గన్నమనేని రామా రావు, ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, జోగిని శంకర్, మాజీ ఎంపీటీసీ వెల్మ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, బాలయ్య గౌడ్,వెంగల శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం,పులి రవి,సత్యనారాయణ రెడ్డి, అంజత్ పాషా, సందీప్, కమలాకర్, రాకేష్, ప్రకాష్, దాసు,శ్రీనివాస్, వెంకట సాయి గౌడ్, తదితరులుపాల్గొన్నారు.